ప్రతిభను వెలికితీయడానికే క్రీడలు

జిల్లా వ్యాప్తంగా సీఎం కప్ క్రీడా పోటీలను ఆయా మండల కేంద్రాల్లో సోమవారం ప్రజాప్రతినిధులు లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్, తదితరులు మాట్లాడారు. యువత చెడు వ్యసనాలను వీడి సన్మార్గంలో పయనించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికే ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తుందని పేర్కొన్నారు. ఎంపీపీలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్


గార్ల: క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ


కురవి: క్రీడలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ బండి వెంకటరెడ్డి


మరిపెడ: క్రీడలను ప్రారంభిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్


గూడూరు: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ సుజాత


కేసముద్రం: క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ చంద్రమోహన్


దోర్నకల్: పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ బాలునాయక్, మున్సిపల్ చైర్మన్ వీరన్న


బయ్యారం: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ మౌనిక


నెల్లికుదురు: ప్రారంభం అనంతరం మాట్లాడుతున్న ఎంపీపీ మాధవి


పెద్దవంగర: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీపీ రాజేశ్వరి


దంతాలపల్లి: క్రీడాకారులతో కబడ్డీ ఆడుతున్న ఎంపీపీ ఉమా, ఎంపీడీఓ విజయలక్ష్మి

బ్రిడ్జి నిర్మాణానికి మోక్షమెప్పుడో?

- హామీలకే పరిమితమైన పాకాల బ్రిడ్జి నిర్మాణం
- వర్షాకాలంలో రహదారి లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- పలు గ్రామాలకు తప్పని తిప్పలు


పాకాల ఏటిపై ప్రవహిస్తున్న నీరు (ఫైల్)

గార్ల: గార్ల–రాంపురం మధ్య గల పాకాల ఏటిపై చెక్‌డ్యాం ఎత్తు తక్కువగా ఉండి, బ్రిడ్జిలేకపోవడంతో పాకాల వరద ఉధృతితో రాంపురం, మద్దివంచ పంచాయితీ గ్రామాల ప్రజలు వర్షాకాలంలో 3నెలలపాటు రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గార్ల మండలం రాంపురం, మద్దివంచ పంచాయితీలోని రాంపురం, పులిగుట్టతండా, కొత్తతండా, మద్దివంచ గ్రామాలకు చెందిన సుమారు 3వేల మంది ప్రజలు నివసిస్తున్నారు. వర్షాకాలంలో పాకాల ఏరు ప్రవహిస్తున్న సమయంలో గార్ల నుంచిపురం, మద్దివంచ గ్రామ పంచాయితీల ప్రజలకు 3నెలల పాటు రాకపోకలు నిలిచిపోతాయి. దీంతో రాంపురం, కొత్తతండా, పులిగుట్టతండ, మద్దివంచ గ్రామాల ప్రజలు నిత్యావసరాలు తీర్చుకునేందుకు కూతవేటు దూరంలో ఉన్న మండల కేంద్రమైన గార్లకు రాలేక ఇబ్బందులు పడుతున్నారు. పాకాల ఏటి చెక్‌డ్యాం ఎత్తు తక్కువగా ఉండటంతో చెక్‌డ్యాంపై నుంచి వరద ప్రవహిస్తున్నా ప్రజలు చెక్‌డ్యాం దాటేందుకు ప్రయత్నిస్తూ అందులో కొట్టుకుపోయిన సందర్భాలు ఉన్నాయి. ప్రజలకు వర్షాకాలంలో ఇబ్బంది లేకుండా రహదారి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

బ్రిడ్జి నిర్మించాలి



వర్షాకాలంలో 3నెలలు గార్ల నుంచి రాంపురానికి రహదారి బంద్ అవుతుంది. దీంతో ప్రక్క మండలాలైన డోర్నకల్, బయ్యారానికి ఆటోల ద్వారా వెళ్లి నిత్యావసరాలు తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా రైతులు ఎరువుల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లి ఆర్థికంగా నష్టపోతున్నారు. పాలకులు, అధికారులు స్పందించి చెక్‌డ్యాంపై బ్రిడ్జి నిర్మించాలి.
- కుసిని బాబూరావు, సర్పంచ్, మద్దివంచ

పేదలపై భారం మోపడం సరికాదు

మహబూబాబాద్: జీఓ 59 పేరుతో పేదలపై భారం మోపడం సరికాదని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో సోమవారం రెవెన్యూ అధికారులు జీఓ క్రింద దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల నుంచి డబ్బులు వసూళ్లు చేయడానికి వెళ్లగా వారిని దరఖాస్తుదారులు అడ్డుకుని నిలదీశారు. కార్యక్రమంలో నాయకులు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, వెంకన్న, శ్యామ్ పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న దరఖాస్తుదారులు

అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తాం


గూడూరు: వీఓఏలకు మద్దతు తెలుపుతున్న బెల్లయ్యనాయక్

గూడూరు: రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సమస్యలతో సతమతమవుతున్న వారందరి సమస్యలు పరిష్కరిస్తామని జాతీయ కాంగ్రెస్ ఎస్టీ సెల్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. మండల కేంద్రంలో వీఓఏలు చేపట్టిన సమ్మెకు సోమవారం బెల్లయ్య నాయక్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తిస్వామి, మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు పాల్గొన్నారు.

గార్ల: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం గార్ల పురవీధుల్లో వీఓఏలు ప్రదర్శన నిర్వహించారు. సమ్మె శిబిరాన్ని ప్రజానాట్య మండలి కళాకారులు అలువాల రామకృష్ణ, చింత ఎల్లయ్య సందర్శించి తమ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాసరావు, వీఓఏలు పాల్గొన్నారు.

క్లుప్తంగా

దరఖాస్తు చేసుకోవాలి

మహబూబాబాద్: జిల్లాలోని గిరిజన విద్యార్థులు 2023–24 విద్యాసంవత్సరానికి గానూ బెస్ట్ అవైలబుల్ స్కూల్‌కు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ శశాంక తెలిపారు. జిల్లాకు పథకంలో 170 సీట్లు ఉన్నాయని, మూడో తరగతిలో 50శాతం సీట్లు, ఐదో తరగతిలో 25 శాతం, 8వ తరగతిలో 25 శాతం సీట్లు కేయించడం జరిగిందన్నారు. అందులో 10శాతం సీట్లు పీటీజీ విద్యార్థుల కోసం, 10 శాతం సీట్లు ఏజెన్సీ విద్యార్థులకు, 80శాతం సీట్లు జనరల్ కేటగిరి కింద కేటాయించనున్నట్లు తెలిపారు. వార్షిక ఆదాయం పట్టణ వాసులకు రూ.2లక్షలు ఉండాలని, గ్రామీణ ప్రాంతం అయితే 1.50లక్షలు ఉండాలన్నారు. కాగా జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయంలో, కొత్తగూడ సంబంధిత కార్యాలయంలో ఈనెల 18 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు దరఖాస్తుకు అవకాశం ఉందన్నారు. వచ్చే నెల 7న జిల్లా స్థాయి కమిటీ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేస్తామన్నారు. పూర్తి వివరాలకు సంబంధిత కార్యాలయాలలో సంప్రదించాలని కోరారు.

సేవింగ్ సర్టిఫికెట్ ఖాతాలకు అనూహ్య స్పందన

మహబూబాబాద్: ఇటీవల ప్రారంభించిన పోస్ట్ ఆఫీస్ మహిళా సమాన్ సేవింగ్ సర్టిఫికెట్ ఖాతాలను అనూహ్య స్పందన లభిస్తుందని మానుకోట సబ్ డివిజనల్ అధికారి ఎల్ సైదా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో ప్రతి గ్రామంలో వంద ఖాతాలకు పైగా ప్రారంభించినట్లు తెలిపారు. మహిళలు కనీసం వెయ్యి నుంచి గరిష్ఠంగా రెండు లక్షలతో ఈ ఖాతాను ప్రారంభించవచ్చని పేర్కొన్నారు.

పేదలకు కూలర్ల పంపిణీ



కేసముద్రం: కేసముద్రంస్టేషన్ మాజీ సర్పంచ్, ధన్నసరి సొసైటీ వైస్ చైర్మన్ అల్లం రమా–నాగేశ్వర్‌రావు దంపతుల పెళ్లిరోజు సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని రెండు పేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కూలర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, శంకర్, విక్కి, నూరుద్దిన్, బాలునాయక్, సుమన్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

వెండి హారతి పళ్లెం బహూకరణ



గార్ల: గార్లలోని వేంకటేశ్వరస్వామికి దాతలు గంజి భయ్య సీతమ్మ దంపతుల కుమారులు రూ.50వేల విలువ గల 600గ్రాముల వెండి హారతి పళ్లెంను సోమవారం బహూకరించారు. కార్యక్రమంలో దాతలు గంజి ఈశ్వర్‌లింగం, వెంకటేశ్వరరావు, గంజి శ్రీనివాసరావు, వెంకటనారాయణ, పుల్లఖండం రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్ మున్సిపల్ కమిషనర్‌గా మున్వర్ అలీ



డోర్నకల్: డోర్నకల్ మున్సిపల్ కమిషనర్(ఎఫ్ఏసీ)గా నియమితులైన మున్వర్ అలీ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట మున్సిపాలిటీ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న మున్వర్ అలీ డోర్నకల్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఎస్సీ కార్పొరేషన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ అధికారి కె.శ్రీనివాసరావు డోర్నకల్ మున్సిపల్ కమిషనర్‌గా 11నెలల 20రోజుల పాటు విధులు నిర్వహించారు.

గుడి నిర్మాణానికి భూమిపూజ



గార్ల: గార్ల సమీపంలోని పాకాల ఏటి ఒడ్డున యాదవ కులస్తుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మ తల్లి గుడి నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ భూమిపూజ చేశారు. గుడి నిర్మాణానికి తన శక్తి మేరకు ఆర్థికసాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజుయాదవ్, సర్పంచ్ బన్సీలాల్, ఎంపీపీ శివాజీచౌహాన్, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

గౌరవ వేతనం ప్రకటించకపోతే ఉద్యమం

డోర్నకల్: రేషన్ డీలర్లకు కనీస గౌరవవేతనం ప్రకటించకుంటే ఉద్యమబాట పడతామని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కంభం యాదగిరి హెచ్చరించారు. స్థానిక జైన్‌భవన్‌లో సోమవారం జరిగిన డోర్నకల్, గార్ల, బయ్యారం సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. రేషన్ డీలర్లకు కనీస గౌరవ వేతనంగా నెలకు రూ.30వేలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం జూన్ 5నుంచి ఆందోళన బాట పట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరుణాకర్‌రెడ్డి, సౌభాగ్య, అధ్యక్షులు తేజావత్ లక్ష్మానాయక్, పాపాలాల్, పెద్ది బాబు, నాయకులు పాల్గొన్నారు.


అభివాదం చేస్తున్న రేషన్ డీలర్లు

సద్వినియోగం చేసుకోవాలి

నర్సింహులపేట: ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హెచ్ఓ రాకేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఆయిల్ పామ్ సాగు, ప్రభుత్వ పథకాలపై ఏర్పాటు చేసిన రైతు సదస్సులో మాట్లాడారు. ఆయిల్ పామ్ సాగుపై అసక్తి గల రైతులు అధార్‌కార్డు, బ్యాంక్ పాసుబుక్, పట్టాదారు పాసుబుక్కు, 1–బీ జిరాక్స్‌లను, రెండు ఫొటోలను కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ఎకరానికి 60 మొక్కలను ఇవ్వనున్నట్లు తెలిపారు. నిర్వహణకు, బిందు సేద్యంకు మొత్తం రాయితీ రూ.47,424 వస్తుందని హెచ్ఓ తెలిపారు. కార్యక్రమంలో ఏఓ జావేద్, ఏఈఓలు రామకృష్ణ, కరిష్మ, మౌనిక, అనిల్, రైతులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణకు 'కంటి వెలుగు'


మరిపెడ రూరల్: కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ నవీన్

మరిపెడ రూరల్: అంధత్వ నివారణ కోసమే కంటి వెలుగు పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ అన్నారు. మండలంలోని వీరారంలో ఆరోగ్య ఉపకేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా ప్రాథమిక పాఠశాల ఆవరణంలో నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానా భవనాన్ని మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర పద్మహరినాయక్, కార్యదర్శులు రమేష్,విక్రమ్, బుద్ధ రంగయ్య, జెట్టి మల్లయ్య, కిషోర్‌రావు, మాజీ సర్పంచ్ నర్సయ్య, నర్సయ్య, వెంకన్న, చిన్ని, పీఏసీఎస్ డైరెక్టర్ హరినాయక్ పాల్గొన్నారు.

కేసముద్రం: మండలంలోని కల్వల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ గంట సంజీవ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఎంపీటీసీ అశోక్‌రెడ్డి, శ్రీనివాస్, రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

మహబూబాబాద్ అర్బన్: గిరిజన నిరుద్యోగ యువతి, యువకులు గిరిజన అభివృద్ధి సంస్థ సహకారంతో లైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత నిరుద్యోగ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని లైఫ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పప్పుల సుధాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ భవనంలో గిరిజన నిరుద్యోగుల శిక్షణ కేంద్రాన్ని సోమవారం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ పప్పుల సుధాకర్ సందర్శించి మాట్లాడుతూ.. ఉచిత శిక్షణ పొందుటకు గిరిజన యువితి, యువకులకు 19నుంచి 30 సంవత్సరముల వయసు కలిగి ఉండాలన్నారు. అర్హత పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన వారు అర్హులన్నారు. హోటల్ మేనేజ్మెంట్, జీఎస్టీ అంకౌట్ ఎగ్జిక్యూటివ్, సోలార్ టెక్నిషియన్ కోర్సులో ఉచిత శిక్షణ, హాస్టల్ వసతి, భోజన సౌకర్యాలు, రెండు జతల దుస్తులు, పుస్తకాలు అందిస్తామన్నారు. ఆస్తకి కలిగిన అభ్యర్థులు తమ సర్టిఫికెట్లతో జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ భవనంలో, వివరాలకు కోఆర్డినేటర్ శివకుమార్ 99496 14348 నంబర్‌ను సంప్రదించాలన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న సుధాకర్

క్రైం కార్నర్..

విద్యుత్ షాక్‌తో కేబుల్ ఆపరేటర్‌కు తీవ్ర గాయాలు



తొర్రూరు రూరల్: విద్యుత్ షాక్‌తో కేబుల్ ఆపరేటర్‌కు తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం మండల పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన ఎస్కె జబ్బార్ అనే కేబుల్ ఆపరేటర్ ఖానాపురం గ్రామంలో విద్యుత్ స్తంభం ఎక్కి కేబుల్ వైర్ సరిచేస్తున్న క్రమంలో విద్యుత్ వైరు తగిలి షాక్ కొట్టింది. దీంతో ఆపరేటర్ స్తంభం పైనుంచి కింద పడ్డాడు. తలకు తీవ్ర గాయాలు కావడంతో తొర్రూరులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్‌కు తరలించారు.

పలువురిపై కేసు నమోదు

దంతాలపల్లి: గడ్డివాము, పశువుల కొట్టం తగులబెట్టిన వ్యక్తులపై కేసునమోదు చేసినట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ సోమవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తూర్పుతండా గ్రామపంచాయతీ శివారు మేఘ్యతండాకు చెందిన బానోత్ సిరినాయక్ తన చేను దగ్గరే పశువుల కొట్టం పక్కనే గడ్డివాము పెట్టాడు. కాగా అదేగ్రామానికి చెందిన మాలోత్ మోహన్, మాధవసునీత అనే ఇద్దరు వ్యక్తులు తమ మొక్క జొన్న కోయలు కాలబెట్టారు. పక్కనే ఉన్న కొట్టం, గడివాము తగులపడుతుందని తెలిసిన కావాలనే ఉద్దేశ పూర్వకంగా ఆదివారం మధ్యాహ్నం నిప్పపెట్టారని సిరినాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వివాహితను వేధిస్తున్న వ్యక్తిపై..

దంతాలపల్లి: వివాహితను వేధిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ సోమవారం తెలిపారు. మండల కేంద్రానికి చెందిన వివాహిత వీరమల్ల శారద అనే మహిళను అదే గ్రామానికి చెందిన తమ్మ శ్రీశైలం అనే వ్యక్తి కొన్ని రోజులనుంచి వెంటపడుతూ, సైగలు చేస్తూ పెళ్లి చేసుకుంటానని వేధించడంతో సదరు మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు.

వార్డు సభ్యుడిపై దాడి

కేసముద్రం: భూతగాద విషయంలో కేసముద్రం స్టేషన్‌కి చెందిన వార్డుసభ్యుడు గుంజపాడుగు రాజశేఖర్‌పై సోమవారం దాడికి పాల్పడిన దారావత్ కిషోర్, రాజు, దేవ్లా, పూలమ్మ, బాదావత్ గణేష్, తావుర్యాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం



కేసముద్రం: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను మార్కెట్ చైర్‌పర్సన్ నీలం సుహాసిని సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత నీలం దుర్గేష్, మార్కెట్ కార్యదర్శి రాజా, మార్కెట్ డైరెక్టర్లు హరీశ్‌నాయక్, భద్రాద్రి, రాము పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ పంపిణీ

గార్ల: మండలంలోని గోపాలపురం గ్రామంలో యువతకు కామేపల్లి జెడ్పీటీసీ, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ సోమవారం క్రికెట్ కిట్‌ను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దనియాకుల రామారావు, నవీన్, నాగరాజు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

డోర్నకల్: వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేందుకు ఏర్పాటు చేసిన వేసవి శిబిరాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీఓ అపర్ణ కోరారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో కొద్ది రోజులుగా కొనసాగుతున్న వేసవి శిబిరాన్ని సోమవారం ఎంపీడీఓ పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ విత్తనాల సుధాకర్, శిబిరం ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

నేడు రేపు ఉచిత హెల్త్ క్యాంపు

గార్ల: భవన నిర్మాణ కార్మికులకు నేడు, రేపు గార్ల బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించే ఉచిత హెల్త్ క్యాంపును కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహాయ కార్మిక కమిషనర్ జగదీష్‌కుమార్ సోమవారం తెలిపారు.

కొనుగోళ్లు పూర్తి చేయాలి

కురవి: సీరోలు, కురవి మండలాల్లోని వివిధ

సంక్షిప్త సమాచారం

గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వెంటనే కొనుగోళ్లను పూర్తి చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నల్లపు సుధాకర్ అన్నారు. సోమవారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కోటయ్య, కృష్ణయ్య, నరసింహరావు, బిచ్చనాయక్ పాల్గొన్నారు.

బొడ్రాయి ఏర్పాటుకు మద్దతు

కురవి: మండల కేంద్రంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన కార్యక్రమానికి పద్మశాలీ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగిందని సంఘం గ్రామ అధ్యక్షుడు కన్నె వెంకన్న తెలిపారు. సోమవారం బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన నిర్వహణకు స్వచ్ఛందంగా సొంత ఖర్చులతో చేస్తానని ముందుకు వచ్చిన పురోహితుడు బుక్కా వీరన్నను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చిన్నం భాస్కర్, సంఘం మండల అధ్యక్షుడు దేవరశెట్టి మల్సూర్, నాయకులు పాల్గొన్నారు.

బొడ్రాయి వేడుకలు



మహబూబాబాద్ రూరల్: మండలంలోని ఇస్లావత్‌తండా (ఎం) గ్రామంలో శీతలపరమేశ్వరీ (బొడ్రాయి), ముత్యాలమ్మతల్లి, పోతరాజు, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజా మహోత్సవాలు వైభవంగా జరిగాయి. కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ మురళీనాయక్ పాల్గొని దైవదర్శనం చేసుకున్న అనంతరం రూ.10వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బోడ కృష్ణ, మాధవాపురం ఎంపీటీసీ ఇస్లావత్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

సస్పెన్షన్ ఎత్తివేయాలి

బయ్యారం: జగిత్యాల ఎస్సై అనిల్‌యాదవ్‌పై అకారణంగా వేసిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని బయ్యారం ఉపసర్పంచ్ వీరబోయిన కవిత, సొసైటీ డైరెక్టర్ బండారి మల్లయ్య, జీఎంపీఎస్ మండల అధ్యక్షులు దూదిమెట్ల మోహన్‌రావు ప్రభుత్వాన్ని సోమవారం డిమాండ్ చేశారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

నెహ్రూసెంటర్: పోడు రైతుల పక్షాన పోరాటాలు చేసిన సీపీఐ నేతలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బి.అజయ్‌సారథిరెడ్డి, తమ్మెర విశ్వేశ్వర్‌రావు అన్నారు. పోడుభూముల కేసులో సోమవారం సీపీఐ నేతలు, పోడుసాగుదారులు కోర్టుకు హాజరయ్యారు. కార్యక్రమంలో భిక్షపతి, శ్రీనివాస్, అమ్మ, బూలి, సుందర్, పోడు రైతులు తదితరులు పాల్గొన్నారు.

బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలి

గంగారం: బీజేపీ ఉత్తర ప్రదేశ్ పార్లమెంట్ సభ్యుడు, భారత క్రీడా సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా గంగారం, కొత్తగూడ మండలాల సంయుక్త కార్యదర్శి పూనెం ప్రభాకర్ సోమవారం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఈక భిక్షం, నాగేశ్వర్‌రావు, బుచ్చిరాములు, నాగేశ్వర్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే పరామర్శ

మహబూబాబాద్ రూరల్: మండలంలోని ఇస్లావత్‌తండా (ఎస్) గ్రామ పంచాయితీ పరిధిలోని వెంకట్రాంతండాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు సంద్యా తల్లి అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ నివాళులర్పించారు.

రైతుల ఆందోళన

దంతాలపల్లి: ధాన్యం దిగుమతుల్లో మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు సోమవారం ఆందోళనకు దిగారు. కొనుగోలు కేంద్రాల నుంచి రైతులు తీసుకువచ్చిన ధాన్యంలో తప్పిదాలు లేకున్న, తూకాలలో కోతలు విధిస్తున్నారని రైతులు తెలిపారు. పోలీసులు అక్కడికి చేరుకొని రైతులకు మిల్లర్లకు నచ్చజెప్పి ధాన్యం నాణ్యతను బట్టి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని చెప్పడంతో గొడవ సద్దుమనిగింది.

కొండగట్టుకు హనుమాన్ మాలధారులు



మహబూబాబాద్ రూరల్: జిల్లా కేంద్రానికి చెందిన వానరసేన కుటీరంకు చెందిన 58 మంది అంజన్న దీక్ష స్వీకరించిన స్వాములు సోమవారం స్థానిక మహేశ్వరీ భవన్ నుంచి కొండగట్టుకు ఆంజనేయస్వామి వారి సన్నిధికి తరలివెళ్లారు. గురుస్వాములు కృష్ణ, ఉపేందర్, వానరసేన కుటీరం బాధ్యులు చంద్రశేఖర్, శ్రీనివాసరెడ్డి, శేఖర్, వీరన్న, జైపాల్‌రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.